# మనసు మనసైన...

—కె. తాయారమ్మ

రాత్రిపది గంటలవుతోంది. కిటికీలోంచి చల్లని గాలి రివ్వున దూసుకొస్తోంది లోపలికి. జనవరి నెల, కాలప్రభావాన్ని చాటి చెప్పున్నట్టుగా వుంది ప్రకృతి.

కిటికీదగ్గరగా ఈజీ చైర్లో కూచుని కథరాస్తున్నాడు కిరీటి. ట్యూబ్ లైటు వెలుగు గదిఅంతా చిక్కగా వ్యాపించింది

కిరీటి బుర్రలో ఆలోచనలూ చేతిలో కలంబిక దానికి ఒకటి పోటీపడుతూ సాగిపోతున్నాయి. ఆరాత్రి ఆకథ పూర్తయిపోవాలి! మర్నాడే పోటీకి గడువు తేదీ.

ఆరాత్రి ఎంతో బడలికగా అలసటగా వుంది కిరీటికి కానికథ రాస్తున్నాడు. ఓ ప్రముఖ వార పత్రిక నిర్వహిస్తున్న కథల పోటీలో తాను కూడా పాల్గొనాలని కథరాస్తున్నాడు. ఎన్నుకున్న ఇతివృత్తం చాలామంచిది. ఈ కథకి ఎలాగయినా బహుమతి దీనితో తన కీర్తిదిగంత విశ్రాంత మవుతుంది. నిర్మితమవుతున్న తనకథా శిల్పం వైపు ఒకసారి తృప్తిగా చూసుకున్నాడు. అది కొద్దిక్షణాలలో రూపుదిద్దుకునితన ముందునిలుస్తుంది. ఆ శిల్పాన్ని అదృష్ట దేవత వరిస్తే సకల ప్రజావళిమన్ననలను పొందుతుంది.

కిరీటి ముఖంలో ఆనందవీచికలు తారట్లాడాయి.

పక్కఇంటి మేడమీదనించి వేణునాదం వినిపిస్తోంది. సన్నగా ఈకళాకారుడికి కూడా ఇదే సమయం! చిన్నగానవ్వుకొన్నాడు కిరీటి.

ఎడారి

ఈ సమాజం
ఒక ఎడారి అయితే
నీతి-నిజాయితీ
మంచి-మానవత్వం
ఇక్కడ అరుదుగా లభించే
ఒయాసిస్సుల్లాంటివి!
-పోలాడి వెంకట్రావు

ఒక్కసారి ఒళ్ళు విరుచుకుని గది నలువైపులా కలయజూశాడు కిరీటి. పెండింగులో వున్న ఆఫీసు ఫైల్స్ కుప్పగా వున్నాయి ఆ చిన్ని గదిలో ఓవైపు.

గాఢమైన నిట్టూర్పు వెలువడింది కిరీటి నుండి. ఆఫీసులో గొడ్డు చాకిరి చాలక ఇంటికి కూడా మోసుకువచ్చిన గాడిద బరువు అది. తల్లి తండ్రి, తమ్ముడు, చెల్లెళ్ళు భార్య ఇద్దరు పిల్లలు, ఈ మహత్తరమైన సంసార రథానికి సారధి తను.

తనలో నిసృజనాత్మకశక్తి, తనలోని రచయిత ఈ రెండింటికింద పడి నలిగిపోతున్నాయి.

మరోగంటలో కథ పూర్తవుతుంది మరి ఫెయిర్ కాపీ చెయ్యలేదు ఆదే పంపిస్తాడు పత్రికకి ఇది పూర్తయితే

"తెల్లవారుజామున లేచి ఆఫీసు ఫైల్సన్నీ పూర్తి చెయ్యొచ్చు!"

క్షణకాలం ఆలోచనా సరళి ఆగింది.

పెన్ను పెదవులకి ఆనించుకుని అలా చూస్తూ వుండిపోయాడు.

పక్కింటి మేడ మీదించి వేణుగానం మధురంగా పోతోంది

ప్రశాంతి అసహనంగా కదిలింది పక్క మీద. చంటి లేచి ఏడుపు లంకించుకుంది. పక్కంతా తడిపేసి చిట్టిగాడు కూడా లేచి కూచున్నాడు.

దిక్కుమాలిన పిల్లలు నా ప్రాణానికి తగులుకున్నారు.

"పగలంతా ఇంటిచాకిరి, రాత్రి ఈ పిల్లలు నిద్రపోనివ్వరు!"

"ఈ చలికాలంలో ఈ గుడ్డలు ఎలా ఆరుతాయి?"

"చంటిదానికి ఒళ్ళంతా చిడుము పట్టిందని డాక్టర్ దగ్గరకి తీసుకువెళ్ళమని పదిరోజులై చెపుతున్నాను" ఈయనగారికి అది చెవుల సోకితేనా? ఈ వున్న ఒక్క ఇరుగదిలోను ఆయనగారి రచనా

వ్యాసంగం ఒకటే ఏడుపులు. పెడబొబ్బలు, సాధింపులు!"

కిరీటి చేతిలోని కలం జారిపోయి పడి

అతనిలోని రచయిత తాత్కాలికంగా నిద్రపోయాడు. సృజనాత్మకశక్తి మందగించింది.

కుర్చీలోంచి లేచాడు కిరీటి అంతసేపు నిద్రలో గోక్కుందేమో చంటిబిళ్ళంతా నెత్తురు చిమ్ముతోంది. తన అసమర్థత మీద తనకే కోపం వచ్చింది కిరీటికి.

"పగలంతా ఆఫీసు పర్కు, రాత్రి ఏ క్షణమయినా తీరిక దొరికితే రచనా వ్యాసంగం! అసుపత్రికి పిల్లల్ని తీసికెళ్ళే తీరిక తనకి ఎక్కడిది? నిజానికి ప్రశాంతి తీసుకు వెళ్ళవచ్చు పిల్లల్ని ఆసుపత్రికి అంత తీరిక లేని కార్యక్రమా లేవు ఆమెకి!"

"అది తన డ్యూటీ అనుకుంటుంది ఆమె"

"చంటివీపు మీద రెండు బాదింది ఛళ్ళు ఛళ్ళుమని!" దాని ఏడుపు తారస్థాయికి చేరుకుంది.

గబగబ వెళ్ళి చంటిని ఎత్తుకుని భుజాన వేసుకున్నాడు కిరీటి.

చిట్టిగాడు కూడా అక్కకి

---

**లీకేజీ ప్రోబ్లం కు ఎలక్ట్రానిక్ సాల్వేషన్**

నీటి పంపులు లీకవుతున్నా యంత్రాలలో లోపాలున్నా వెంటనే పసికట్టే ఒక ఎలక్ట్రానిక్ సాధనాన్ని స్వీడిష్ కంపెనీ తయారు చేసింది. ఈ పరికరం ఆ లోపాన్ని పసిగట్టడమే కాకుండా సవరిస్తుంది. కూడా నీటి పైపు గొట్టంలో ఓ చిన్నబీట కనిపించినా దానికి మరమ్మతులు కూడా ఈ పరికరం చేసేయగలదు. ఇన్ని చేసిన ఈ పరికరం నీటి సరఫరాకు ఒక విష్టమైన నేరాన్ని నిర్ణయించేశక్తివి కూడా కలిగి వుందట.

---

శృతి కలిపాడు.

వీ౯ందుకు ఏడుస్తున్నటు? ఇది ఇల్లు కాదునరకం జుట్టు పీక్కున్నాడు కిరీటి

ప్రశాంతి సాధింపులు, గొణుగు, చిన్న సైజు యుద్ధం... "రోజూ ఇలాంటి వితనకి మామూలే ప్రశాంతికీ కెవరు పెట్టారో ఈ పేరు? అశాంతి! అని పేరు పెట్టి వుండాల్సింది.

పదకొండు గంటలు కొట్టింది గడియారం "ఈ పాటికి కథ పూర్తయి వుండేది!"

"నడుంనొప్పా?" విచారపడకండి

యువతరమా నడుంనొప్పితో బాధపడకండి? ఈ క్రింది పనులు చేయండి మళ్ళీ మీచెంతకు ఈ నొప్పొస్తే అప్పుడడగండి! అదేటంటే "బోర్లా పడుకోకండి" నిటారుగా ఉన్న కుర్చీలో కూర్చునేటప్పుడు తలదిండు తప్పనిసరిగా వాడండి, నిలుచున్నప్పుడు కాస్త మీ దేహాన్ని ఇటూ అటూ కదలనివ్వండి శిలా విగ్రహంలా మొద్దు బారిపోకండి బరువు పెరగకుండా జాగ్రత్త వహించండి ఇలా ఓ నెల చేసి చూడండి ఇక మీకే తెలుస్తోంది.

"ఒకవైపు దోమలు, ఇంకోవైపు వెలుతురు, పిల్లల్ని నిద్రపొమ్మంటే ఎలా పోతారు? భార్యాబిడ్డలు ఎలా పోయినా ఫరవాలేదు ఈయనగారికి! ఆ కథలూ కాకరకాయలూ వుంటే చాలు! ముందు ఆ లైటు ఆర్పండి! "రేపు రాసుకోవచ్చు ఆ కథలేవో" ఎంతో అసహనం, అంతకు మించిన నిరసన ధ్వనించింది ప్రశాంతి గొంతులో.

లైటు ఆర్పి నిస్సహాయంగా మంచం మీద వాలాడు కిరీటి.

చంటి గునుస్తూ నేవుంది. చిట్టిగాడు పాలు తాగుతున్న సవ్వడి వినూ నేవుంది ఆ చీకటిలో "రాక్షసి వెధవా చంపావురా" అంటూ చిన్నవాడి వీపుమీద చరిచింది ప్రశాంతి.

వాడికి మధ్యనే పళ్ళు వస్తున్నాయి.

అతనికి దుఃఖం ముంచుకొచ్చింది. ప్రశాంతి తన జీవితానికి అశాంతి, "ఏ ఓర్పూ లేని నిన్ను సృజించిన ఆ బ్రహ్మదేవుణ్ణి తిట్టాలి ప్రశాంతి!" అని అనుకున్న క్షణాలు ఎన్నో ఉన్నాయి.

"పిల్లల పూచీ అంతా నాకేదే కాబోలు ఆయన కూడా కొంత సహకరించకూడదూ! అనుక్షణం పనితో సతమతమయ్యే తనకు కొంత రిలీఫ్‌గా వుండదూ? ఆ కథలు రాసి ఎవర్ని ఉద్ధరించాలి?

ఆ చీకటిలోనే ఆమె వాగ్ధాటి సాగిపోతోంది.

మరోసారి తనలోని రచయితని జోకొట్టాడు కిరీటి

కొద్ది క్షణాలు గడిచాయి.

కిరీటి అసహనంగా లేచాడు. కిటికీ తలుపు తెరిచి పక్కింటి మేడ వైపు చూశాడు

బాల్కనీలో చలిలో కూచుని

వున్నాడు రాజేంద్ర. అతని చేతిలో వేణువు వుంది.

"వాయించండి రాజేంద్రా!" అతని తొడపై తల ఆన్చి అతని కళ్ళలలోకి లాలనగా చూస్తూ పలుకుతోంది జ్యోత్స్న.

"జ్యోత్స్నా మైడియర్! నువ్విలా నా సమక్షంలో వుంటే ఎంత సేపైనా వాయిస్తాను. ఎన్ని రాగాలయినా ఆలపిస్తాను!" అంటున్నాడు రాజేంద్ర ఆమె చుబుకాన్ని తన చూపుడు వేలితో రాస్తూ.

"మీ వేణుగానాన్ని చూసేగా నేను మిమ్మల్ని ప్రేమించింది అనుక్షణం మీనుండి వెలువడే ఆ వేణుగాన లహరిలో నా జీవితం పునీతంకావాలి;" ఆ రాగామృత సగిసిలో నా జన్మ తరించాలి!" ఆ సంగీత రససంద్రంలో నేను ఓలలాడాలి!" అప్పుడే నా జీవితం సార్థకం అవుతుంది."

"వాయించండి రాజేంద్రా"

అతని వేణువు నుండి వెలువడి దిగంతాలు వ్యాపించి ఆకాశవీధిలో సంచరించే, రసజ్ఞలి పదలలోకి చొచ్చుకుపోయి అట్టడుగు పొరల్ని చీలుస్తూ ఏ మనోజ్ఞ లోకానికో తీసుకుపోయే హిందోళరాగ నిభంజనం అది.

తన్మయురాలయి వుండిపోయింది జ్యోత్స్న.

**ఎగిరే పళ్ళెములు**

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పత్రికల్లో వింత వింత వార్తలు పడుతుండెడివి. అంగారక గ్రహ విమానాలని, చంద్ర మండల వాయు నౌకలని, శుక్ర గ్రహంలో నుండి వచ్చిన రాకెట్లని వింత వింతగా చెప్పుకొనెడివారు కాని ఇవి మామూలుగా గాలి గుమ్మటాలే. ప్రముఖ బ్రిటిష్ శాస్త్రవేత్త నోబుల్ గ్రహీత అయిన సెసిల్ పోవెల్ ప్లాస్టిక్ బట్టలతో 500 అడుగుల గాలి గుమ్మటాలను తయారుచేసి విశ్వకిరణాలి (కాస్మిక్) రహస్యాలను కనిపెట్టుటకు గాలిలో విడిచి పెడుతూ వచ్చాడు. ఈ గుమ్మటాల మీద సూర్యరశ్మి పడి పళ్ళెముల వలె కన్పించెడిది. ఈ గుమ్మటాలు ఎక్కడ వున్నదీ ఈ రాడార్ ద్వారా తెలుసుకుంటూ వుండేవారు ఎగిరే పళ్ళాలు అని చెప్పబడిన వాటిలో 80 శాతం వాతావరణ పరిశోధనకు ఉద్దేశించిన సామాగ్రి, బెలూన్లు, ఎగురురాలని వెల్లడైంది. మిగతా 20 శాతంలో ఎక్కువ భాగం వాతావరణంలో కన్పించే వివిధ రకాల దృశ్య అంశాలని తెలిసింది.

**శ్రీదేవి లేని రాజశేఖర్**

అది 1989 సంవత్సరం. ఎన్నికలు జరుగుతున్నాయి. కంకిపాడు నియోజక వర్గంనుంచి దేవినేని నెహ్రూ పోటీ చేస్తున్నారు. ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. తన ప్రచారంలో భాగంగా శ్రీ నెహ్రూ ఓ ఇంటికి వెళ్ళి కరపత్రం ఇచ్చారు. ఆ ఇంట్లో నాలుగేళ్ళ పాప ఆ కాయితాన్ని అందుకుని అక్షరాలు కూడబలుక్కుంటూ "శ్రీదేవి లేని రాజశేఖర్ (నెహ్రూ)కే మీ ఓటు" అని చదివింది. అయనది చదివి "ప్రతి రాజశేఖర్‌కి ఒక శ్రీదేవి ఉండదమ్మా!" అంటూ నవ్వేశారు.

ఆ దృశ్యం చూస్తున్న కిటిలో ఏదో సన్నని జ్వాల "ఎంత ధన్యుడు రాజేంద్ర!" అతని ఆశయాలతో తన జీవితాన్ని పెనవేసుకుంది జ్యోత్స్న. పాలూనీరులా కలిసిపోయారు వాళ్ళిద్దరు.

"ఏ కళకైనా రాణింపు ప్రోత్సాహం!" కాని తనజీవితంలో ఏదీ అది?

"కథలూ, కాకరకాయలూ" అంటూ అవహేళన చేసే ప్రశాంతి ఎక్కడ? భర్తను కళాసాగరంలో ఓలలాడిస్తున్న జ్యోత్స్న ఎక్కడ?"

తన జీవన సంగీతంలో అపశృతిలాంటిది ప్రశాంతి.

ఇంటివెనకవైపు కిలకిల నవ్వులు వినిపించాయి. పెరటివైపు కిటికీ తలుపు తెరిచాడు కిరీటి.

అక్కడికి కొంచెందూరంలో వున్న కలెక్టర్ గారి లేత సిలిరంగు బంగళాముందున్న హెడ్ లయిట్ వెలుగులో విసరేసినట్టుగా కనుపిస్తోంది ఏసోబు గుడిసె.

ఏసోబు కొయ్య బొమ్మలు చెక్కుతాడు అతని భార్య సఫియా ఇద్దరూ చిలకా గోరింకల్లా వుంటారు.

"నువ్వు చెక్కిన బొమ్మలు ఎంతో బాగుంటున్నాయట!" బజారులో అనుకుంటూ వుంటే విన్నాను! ఒంటిమీద వేడినీళ్ళుపోస్తూ అంటోంది సఫియా.

ఒంటిమీదనీళ్ళు పడి చక్కిలిగింతలు పెడుతూ వుంటే పగలబడినవ్వుతున్నాడు ఏసోబు. ఈ ఒక్కక్షణంలో వాడు పగలంతా చేసినశ్రమ మరచిపోతాడు.

"ఎవరన్నారట?" తువ్వాలుతో ఒళ్ళు తుడుచుకుంటూ అడిగాడు ఏసోబు.

మీ యజమానికూడా చాలా సారులు అంటుంటే విన్నానులే! అయినా నీకయన్నీ ఎందుకూ?

నువ్వు బొమ్మలు చెక్కడం చూసేగా నిన్ను పెళ్ళి చేసుకున్నది పదిఅన్నం తిందువు గాని! అతని చెయ్యి పుచ్చుకుని గుడిసెలోకి వెళ్ళిపోయింది సఫియా.

యెంత అదృష్టవంతుడు వసోబు! అనుక్షణం అతనిలో వున్న కళను వెలికితీసి అతన్ని అనుసరిస్తూవుండే సఫియా నయం!

మనిషికి కావలసినది అదే!

బొమ్మలు చెక్కేవసోబు, వేణుగాన విద్వాంసుడు రాజేంద్ర తన కంటే ఎంతో ఉన్నతులు-

కిటికీలోంచి చలిగాలి రివ్వున కొట్టింది.

ఈయనగారి ఊహా గానాలకి కిటికీఆలంబన కాబోలు? ఎక సక్కెంగా పలికింది ప్రశాంతి గొంతు.

కిటికీ మూసి వచ్చి మంచం మీదవాలాడు కిరీటి.

అతనిలో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

తమరచయిత భగవంతుడిచ్చి నవరం అది. తనజీవనమార్గంలో

వెతుక్కునే బాధ తప్పింది

సత్యహరిశ్చంద్ర సినిమా శత దినోత్సవ వేడుకలు విజయవాడలో జరిగాయి. ఆ సభకి సినీనటి సూర్యకాంతం కూడా వచ్చారు. ఆవిడెందుకో బయటకి వెళ్ళి అదే వరసలో వున్న ఒక వ్యక్తి కాలు గట్టిగా తొక్కి మరీ వెళ్ళి, ఆ తర్వాత మళ్ళీ లోపలికి వచ్చారు. చీకటిగా ఉండటంతో తానెక్కడ కూర్చున్నారో ఆమెకు తెలియక వెతుక్కోవడం ప్రారంభించారు. ఇంతలో ఆవ్యక్తి ఆమెను పిలిచి, "అదేమిటండీ! అలా కాలుతొక్కివచ్చిడిచేసేశారు!" అన్నాడు. "అ ...! ఈ లైన్లోనే అన్నమాట నాసీటు వున్నది. ఇందాకట్నుంచి వెతుక్కోవాలేమోనని భయపడుతున్నాను." కాస్తంత గడుసుగా జవాబిచ్చి తనసీట్లో కూర్చున్నారామె.

తన బాధాతప్త హృదయములో తనకుతోడు నీడగా నడుస్తున్నది అదే!

తని ... అంటున్నారు ఓటలంటు నిడబ్బు చేసుకుని పుణ్యతీర్థాలకో వెళ్ళిపోతున్నాడని! కాని? తనునిజంగా సుఖపడుతున్నాడా.

తను అభ్యుదయ రచయి

## చైతన్యం

భావం చిన్నదే అయినా
హృదయాన్ని స్పందిస్తే
రేపుతుంది బడబాగ్ని
సూక్ష్మమైన అణుబాంబులా!
—బొల్లిముంత వెంకటరమణారావు

తన ఇష్టా ఇష్టాలతో ప్రమేయం లేకుండానే మామయ్య కూతురు ప్రశాంతి మెడలో మూడుముళ్ళు వెయ్యడం, తలిదండ్రుల ఆలోచన మేరకు పదివేలు కట్నంగా తీసుకోవడం యాదృచ్ఛికముగా జరిగిపోయాయి. ఆ పదివేలలో ఐదువేలు పెళ్ళి ఖర్చుకు పోను ఐదువేలు మిగిలాయి. అందులో తానుఒకవాచ్ రెండు సూట్లూ కొనుక్కున్నాడు. మిగిలిన డబ్బు బ్యాంకులోకి వెళ్ళిపోయింది.

తనలోని అభ్యుదయ రచయిత నవ్వాడు.

దైవంతనని రచయితగాపుట్టించి తప్పుచేశాడా?

సైడుబిజినెస్ బాగానే చేస్తున్నావోయ్; డబ్బుకిడబ్బు: కీర్తికి కీర్తి; రేపురిటైర్ అయినా వేలకు వేలూసంపాదించవచ్చు. మేమూ వున్నాం।

"ఎందుకూ" దేనికయినా అదృష్టం వుండాలి। ఆఫీసులో కొలిగ్స్ చేసే కామెంట్స్।

"భగవాన్।" నుదుటి మీద అరచేతితో రాసుకుని ఒత్తిగిల్లాడు కిరీటి

తలగడా క్రింద ఏదో రెపరెపలాడింది. అది ఒక కాయితం. అప్పుడు గురుతొచ్చింది అతనికి. అదితండ్రి తనకు రాసిన ఉత్తరం ఆరోజే వచ్చింది.

తనకిసీరసం తగ్గలేదని డాక్టరు ఇంకా మందులు వాడాలన్నాడని, తల్లికి కళ్ళు ఆపరేషన్ చేయించాలని, పెద్ద చెల్లెలుకి ఏలూరులో ఏదోసంబంధంవుంది ఒకరోజు సెలవుపెట్టుకు వెళ్ళిచూసిరా। అని. ఈ ఏడన్నా చిన్న చెల్లెల్ని టీచర్స్ట్రైనింగ్ కి పంపిస్తే బావుంటుందని, తమ్ముడికి ఇంటర్ మీడియెట్ ఫీజు కట్టాలని, ఇదేసారాంశం।

కిరీటికన్నులనుండి వెచ్చనినీటి బిందువులు జారి తలగడ తడిపాయి.

సాహిత్య అకాడెమీ బహుమతి వెయ్యిరూపాయలు లభిం

చింది, అదితల్లి ఆపరేషన్‌కని బ్యాంకులో వేశాడు. వచ్చే నెలలో ఓపదిహేనురోజులు సెలవు పెట్టికళ్ళ ఆపరేషన్ చేయించాలి.

ఓనవలపోటీలో వచ్చిన ఆరువేలరూపాయలు చెల్లెలి కట్నం కోసం బ్యాంకులో భద్ర పరచబడింది ఇంకాకథలకిచ్చినడబ్బులు ఈమహత్తరమయిన సంసారసాగరంలో పడి వ్యయమైపోతూనే ఉన్నాయి.

స్వగ్రామంలో ఉన్న తలిదండ్రులు, చెల్లెళ్ళు, తమ్ముడు.తనతోనే ఉంటున్న భార్యా బిడ్డలు॥ ఎవరివలన సుఖ పడుతున్నారు తను.

ఒక్కసారి సృజన గుర్తుకొచ్చింది. "సృజన టేస్టు ఎలాంటిది? తన రచనలంటే ఆమెకు ప్రాణం!

ఇప్పటికీతనని చూస్తే వెర్రెత్తిపోతుంది సృజన.

అసలు సృజనతో ఎలాపరిచయం!

బీచ్‌లో కూచుని నీలాకాశాన్ని ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలిని ఒకటీఅరా తిరిగే పడవల్ని

**మైగ్రేన్ వ్యాధికి మందు**

మెదడులో నీరుచేరడం ఒకవ్యాధి. దానిని మైగ్రేన్ అంటారు. ఇలా నీరు చేరడంవలన మెదడు వాస్తుంది. దాంతో మానసికవత్తిడితోబాటు మెదడులోని కణాలుకూడా దెబ్బతింటాయి. ఈవ్యాధి వచ్చినపుడు మెదడు నొప్పిగా వుండదు కానీ, దానిచుట్టూ ఉన్న కణాలు మాత్రం నొప్పిగా ఉంటాయి ఈవ్యాధి సోకినవారికి మూత్ర విసర్జన సరిగా ఉండదు కూడా కొన్ని రకాల ఆహారం మెదడులోని నరాలలో అమినోయాసిడ్ తగ్గడం వల్ల ఈ వ్యాధి వచ్చేందుకు దోహదపడతాయి. ఇది వంశ పారంపర్యంగా వచ్చే అవకాశాలు కూడా వున్నాయి. ఇటువంటి భయంకరమయిన వ్యాధికి మందు కనుగొన్నారు. స్వీడను లోని శాస్త్రజ్ఞులు ఈవ్యాధి వచ్చిన వారికి మెదడులో నీటి శాతాన్ని తగ్గించి అమినోయాసిడ్‌ను పెంచాలట! ఈ వ్యాధి నివారణకు పనికొచ్చే మందు పేరు అమ్మిగ్రన్. ప్రస్తుతం ఈ మందును స్వీడన్ లోని ఒక కంపెనీ ఉత్పత్తి చేస్తుంది.

చేపలుపట్టే బెస్తవాళ్ళని చూస్తూ ఏవేవో రాస్తున్నాడు నోట్ బుక్‌లో!

ఊహాలోకాల్లో విహరిస్తున్న

### బాకీ వసూలు

"ఏమయ్యా మీ షావుకారేడీ ఇవ్వాళ వస్తే నా బాకీ పూర్తిగా పువ్వులలో పెట్టిస్తానన్నాడు?" అని గుమాస్తాని దబాయించాడో పెద్ద మనిషి. చిత్తం! పువ్వులు కొనుక్కురావటానికెళ్ళారండి! అని సమాధానమిచ్చాడు ఆ గుమాస్తా. ఈ లోగా షావుకారు వచ్చాడు. రుణదాత మళ్ళీ ఏదో అనబోతూంటే ఆయన్ని తిన్నగా పూలకొట్టు దగ్గరికి తీసుకువెళ్ళి ఈయనకో పదివేలిచ్చి పంపు, నేనిప్పుడే వస్తానని" ఆ పూలకొట్టతనితో చెప్పి వెళ్ళిపోయాడు. పెద్ద బేరం తగిలిందనే సంతోషంలో పది వేల పూల పొట్లం కట్టి రుణదాతకిచ్చాడు పూలవ్యాపారి "డబ్బు ఆయనిస్తారులెండి" అంటూ మర్యాదగా. ఆశ్చర్యపోవడం, లబోదిబో మనడం రుణదాత పనయ్యింది.

తను- మీరు కిరీటికదూ! అన్న ప్రశ్నతో వాస్తవంలోకి వచ్చాడు.

ఎదురుగా ఓ మెరుపుతీగ భుజాలవరకు వ్రేలాడుతున్న బాబ్డు హెయిర్, పాదాలకి లిఫ్ స్టిక్ పింక్ కలర్ లఫారిన్ చీర, అదే రంగు స్లీవ్ లెస్ బ్లౌజ్ పింకుకలర్ బొట్టు తళుక్కుమనే క్రిస్టల్స్ దండ మెరుస్తోంది మెడలో. అదికూడా పింక్ కలర్ లోనే వుంది. గోళ్ళకి కూడా అదేరంగు చేతికిరిస్టువాచ్ మరో చేతికి పింకుకలర్ గాజులు.

పుంజీకృతమయిన సౌందర్యం అది।

దివి నుండి భువికి దిగివచ్చిన విద్యుల్లత।

ఎవరూ?... అంత రాంతరాలలోనే అణిగిపోయిన ప్రశ్న అది.

మీరు నాకు తెలుసు! అంది కొంచెం దూరములో కూచుంటూ.

ఎలా? ఆశ్చర్యంతో ణికిసలాడింది ఆ ప్రశ్నలో.

మీరు ప్రఖ్యాత రచయిత కిరీట్।

నిర్విరపాటు- ఆంతకుమించిన ఏదో గుబులు।

తను రచయిత। ప్రప్రథమంగా అనుకున్నాడు. అంతవరకూ అవహేళనలనే యెదుర్కొన్నాడు.

కళ్ళజోడు తీసి ఆమె వయిపు చూశాడు

నవ్వుతూ తన వయిపే చూస్తోంది ఆమె.

నేను కూడా మీకు తెలుసు।

ఈసారి ఆశ్చర్యం ద్విగుణీకృత మయ్యింది కిరీటిలో

మిమ్మల్ని యెప్పుడూ చూడ లేదు నేను! తనని తను కూడదీసు కుంటూ అన్నాడు కిరీటి.

నా పేరు సృజన.

గుర్తురావడం లేదు!

గలగల నవ్విందామె.

సృజన మీకు తెలుసు తమ రచనలు ఎన్నో ప్రచురింపబడ్డాయి అందులో. యెన్నో బహుమతులిచ్చింది సృజన తమకు! యెన్నో సీరియల్స్ ధారావాహికముగా వెలువడ్డాయి మీవి అందులో.

"ఐసీ!" అయితే తమరు?

సృజన పత్రికసబ్ ఎడిటర్ని! మానాన్నగారు ప్రహ్లాదరావుగారు నా పేరుమీదుగా పత్రిక నిర్వహిస్తున్నారు!

"దానికి ఎడిటర్ ఆయనే!" బి.ఏ.పాసైన నేనుఊరికే యెందుకూ చోవడం ఆ పత్రిక బాధ్యత తను చేపట్టాను.

అప్పుడప్పుడు రచయిత ల్ని పిలవడం నాహాబీ! మెరుపులు చీకరించినట్టు చూసింది.

ఆశ్చర్య విస్ఫారిత నేత్రాలతో చూస్తూ వుండి పోయాడు కిరీటి.

ఓసారి మా ఇంటికిరండి!

పత్రిక పనిమీద హైదరాబాద్ నుండి ఇక్కడకు వచ్చాను! ఈసారి విశాఖ వచ్చినప్పుడు తప్పకుండ వస్తాను॥ "బై" అంటూ వెళ్ళి పోయింది.

గలగలపారే సెలయేటిలాంటి సృజన — మధురస్మృతుల మధ్య యెప్పుడు నిద్రపట్టిందో కిరీటికి, మళ్ళా తెల్లవారుజాము నాలుగు గంటలకు తెలివివచ్చింది.

పక్క ఇంటి మేడమీద నుండి మురళీగానం వినిపిస్తోంది మలయ

### పాలిచ్చేది గేదె

ఒకసారి రేలంగిని పెంటపాడులోని ఆయన అత్తవారింట్లో ఓఅభిమానికలుసు కున్నాడు, అదే సమయంలో పాల అమ్మాయి వచ్చింది, ఎవరో ఉన్నవాళ్ళ అమ్మాయిలాతోచి ఈఅమ్మాయి పాలమ్ముకోవటమేమిటనే భావనతో "ఏమండీ ఈ అమ్మాయేనే రోజూ మీకు పాలిచ్చేది?" అని అడిగాడు. అందుకాయన వెంటనే కాదండీ వాళ్ళ గేదె ఇస్తుంది" అని సమాధానం ఇచ్చారు.

### సిస్టర్

ఒకసారి రేలంగి ఆస్పత్రిలో చేరారు. నర్సుల్ని అందరూ సిస్టర్ అంటారు గదా! అలాగే ఆయన కూడా ఒక సిస్టర్‌ని పిలిచి "ఏమండీ మీరందరికీ సిస్టర్‌నాండీ" అని అడిగారు. అందుకామె "అవునండీ" అంది. అయితే మరి మా బావకో?" అని అడిగారు రేలంగి నవ్వుతూ– సిస్టర్ రుసరుసా చూస్తూ విసవిసా వెళ్ళిపోయింది.

---

మారు తరాగం సాగిపోతోంది. అలలు అలలుగా

గతుక్కుమన్నాడు కిరీటి. కథ పూర్తి చేయ్యాలి। ఈరోజు పోస్టులో పంపించకపోతే సకాలములో అందదు।

తనలోని రచయిత మేల్కొన్నాడు. సృజనాత్మక శక్తి చైతన్యాన్ని పుంజుకుంటోంది.

లైటు వేస్తే మళ్ళీ ప్రశాంతితో గొడవ. కలం కాగితాలూ పట్టుకుని పెరట్లోకి నడిచాడు. నూతి చపటామీద కూచుంటే కలెక్టరు గారి బంగళా హెడ్ లైటు వెలుగు కనుపిస్తుంది. గబగబ కథ పూర్తి చేశాడు. ఓసారి చదువుకున్నాడు సంతృప్తిగా అనిపించింది. నిజానికి దీనికి బహుమతి రావాలి।

తెల్లవారింది. అంతటా వెలుగు రేఖలు పరుచుకున్నాయి.

ఇంట్లోకి వచ్చాడు కిరీటి.

పిల్లలు పాడు చేసిన పక్క బట్టలు సర్దుతూ కణుగుతోంది ప్రశాంతి–

తల బద్దలయిపోతోంది– కప్పు కాఫీ అందించే అంత సంస్కారం లేకపోయింది ప్రశాంతికి–

స్టౌ వెలిగించి కాఫీ కాచుకు తాగాడు,

ఆఫీసు పైళ్ళు పూర్తి చేసి, ఆఫీసుకెళ్ళాలి। ఫైల్సు ముందేసుకు కూచున్నాడు.

కూర ఏదయినా తేరాదూ? నాలిక కాయ కాచి పోతోంది। రాత్రి పగలూ ఏవో కాగితాలు ముందేసుకు కూచుంటే సంసారం ఎలా నడుస్తుంది? ఆ బాధ్యత కూడ స్వీకరిస్తే బావుంటుంది।

మరో వాగ్బాణం।

ఏసాయంకాలం పూటయి కూరగాయలు తెచ్చుకోవాలన్న ఇంగితజ్ఞానం కూడా లేదు ప్రశాంతికి.

దిగ్గున లేచాడు కిరీటి.

భగవాన్ ప్రశాంతి లాంటి దాన్ని నాకిచ్చినా బతుకుని అశాంతి పాలు చేశావు!

ఒక్కసారి సృజనకు గుర్తువచ్చింది. తను లేనప్పుడు తన ఇంటికి వచ్చి అవమానాల పాలయి వెళ్ళింది. ప్రశాంతిలోని కుసంస్కారం సృజనలాంటి వాళ్ళని గుర్తించలేదు!

మరోసారి "బీచ్"లో కలిసినప్పుడు అందిసృజన "నాకు రచయితలంటే ప్రాణం! మీరు నాలుగేళ్ళ క్రితం తారసపడి ఉంటే బావుండేది- అనినవ్వింది.

"నేను అప్పుడు రచయితను కాను;" తనూ నవ్వుకి శృతి కలిపాడు.

అవతి కాలంలోనే అత్యధిక ప్రముఖ్యత పొందిన తనంటే చాలా మందికి జలసీ!

ఏవో నాలుగు కూరలు గబగబ కొని ఇంటికి బయలు దేరాడు కిరీటి. అతని చుట్టూ ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

తనురచయితగా జీవం పోసుకుంటున్న తరుణంలో ఏం ఊహించాడు! తనకో ప్రత్యేకమయిన గది, అందులో "తానుహాయిగా

**పాటల పుస్తకంపై**
**కూచున్నా సినిమా చూస్తా**

ప్రఖ్యాత హాస్యనటుడు కీ.శే॥ రేలంగి తాడేపల్లిగూడెంలో రేలంగి చిత్రమందిర్ అనే సినిమా థియేటర్ నిర్మించిన కొత్తలో ఒకపల్లెటూరతను వచ్చాడు. అయ్యా సినిమా హాలులో రేట్లెలా ఉంటాయి అని అడిగాడు డైరెక్టుగా రేలంగినే. ఆయన రేలంగి అని తెలియక అప్పుడాయన రిజర్వుడు మూడు రూపాయలు, కుర్చీ 2-75 బెంచీ 2-00, నేల రు 1-25 పాటల పుస్తకం పై 0-25 అంటూ మొత్తం రేట్లు చెప్పారు. అయితే పాటల పుస్తకం ఒకటివ్వండి. దాని మీద కూర్చుని సినిమాచూసి పోతానన్నాడు. ఆ పల్లెటూరి వ్యక్తి అప్పుడాశ్చర్యపోవటం రేలంగి వంతైంది.

ఒంటరిగా కూచుని కథలు రాస్తూ వుంటాడు!" తనకి ఏది కావాలో అమరుస్తుంది తన భార్య! కాని ఇప్పుడెలా మారింది తన బ్రతుకు? నిరాశానిస్పృహాలతో ఇరుకు జీవితాన్ని గడుపుతున్నాడుతను.

ఒక్కసారి అతని ఊహాలోకములో సృజన చోటు చేసుకుంది. సృజనఅంటే తనకి ఎందుకంత ఆ

**"డబ్బు" చెట్లు**

డబ్బుచెట్లు కొనుక్కోవాలని సింగపూర్ ప్రజలు మహా ఆతృత పడిపోతున్నారు, ఈ దేశంలో అప్పుడే ఈ చెట్లు అమ్మకానికి కూడా వస్తున్నాయి డబ్బు అంటే చెలామణిలో వున్నవేం కాదు. ప్రాచీనకాలపు నాణేలు, ఇవి పూర్వచరిత్రకు సంకేతాలు గదా! ఎంత ఖరీదయినాసరే పాతనాణేలు సేకరించడమంటే ఎవరికయినా సరదానే! అందువలన వాటిని చెట్లు, చెప్పులు మొదలయిన రూపాలుగా చిత్రించి మరీ అమ్ముతున్నారట!

నందం? తనఊహాలోకపు జీవితానికి ఆలంబన సృజన.

ఒక మనోహరమైన దృశ్యం కళ్ళకుకట్టింది.

ఒక అందమయిన ఇంద్ర భవనంలాంటి ఏ.సి.రూమ్ అందులో కూచుని విలాసంగా నోట్లో సిగరెట్ పెట్టుకుని రింగు రింగులుగా పొగవదుల్తూ కథలకిప్లాన్లు ఆలోచిస్తున్న తను తనఎదురుగా సృజన కిలకిలా గలగలా జలజలా నవ్వుతూ...ఊహాలు ఊపిరి పోసుకుని శిల్ప మూర్తులు తయారవుతున్నాయి.

ఆ ప్రదేశం ఆ వాతావరణం అన్నీ కదిలి పోతున్నాయి. తన ఊహాపథంలో, అందుకేఅన్నారు. అల్లసానిపెద్దన్న గారు—"నిరుపహతి స్థలంబు, రమణీ ప్రియ దూతిక తెచ్చిఇచ్చుకప్పురవిడెము ఆత్మకింపయిన భోజనమువల్లల మంచమున్... ఇత్యాదిగ— వుంటేనే కవిత్వం సాధ్యపడుతుందన్నారు" కాని నేటిసగటు మానవుడికి ఇది సాధ్యమా? అందునా తనలాంటి నిర్భాగ్యుడిసంగతి సరేసరి!

దగ్గరవించి రాసుకుంటూ పోయిందో సైకిలు. ఊహాల్లోంచి తేరుకున్నాడు కిరీటి. ప్రతి క్షణా వాస్తవంతో రాజీ పడాలితను! తప్పదు!

ఇంట్లోకి అడుగుపెట్టిన కిరీటి అక్కడిదృశ్యం చూస్తూ కొయ్యబారిపోయాడు.

రాత్రితనుకథరాసి ఫైలులో భద్రపరిచిన కాగితాలూ చంటి తీసిఇల్లంతా చిందర వందరగా జల్లింది. అతనిలో కోపం కట్టలు తెంచుకుంది "చంటీ!" గావు కేక పెట్టాడు ఛళ్ళున దాని ఒంటిమీద ఒకటికొట్టి కాగితాలన్నీ జాగ్రత్తగా ఏరాడు. అందులో

ఒకటిరెండు కాగితాలు తడిసిపోయాయి. అభ్యుదయం అతన్ని చూసి వెక్కిరించింది. సృజనాత్మకశక్తి వికటాట్టహాసం చేసింది. కిరీటి నువ్వొక రచయితవా?

తడిసి కాగితాలలోని అక్షరాలు అక్కడక్కడ అలుక్కుపోయాయి. వాటిని సరిచేసి మరి రెండుకొత్త కాగితాలలో దాన్ని కాపీచేసి, త్వరత్వరగా స్నానం చేసి ఉడికీ ఉడకని మెతుకులు రెండుతిని ఆఫీసుకిబయలుదేరాడు కిరీటి.

అసలే ఆఫీసరు దుర్వాసుడు. "ఫైల్స్ పూర్తి చెయ్యలేదు!" అతనితో ఏంగొడవో! దాన్లోకథ "పోస్టుచేసి చేరుకునేసరికి పావు తక్కువ పదకొండు. అందునా విశాఖలో సిటీబస్సులు దొరకడం సామాన్యమయిన విషయం కాదు దాని నిరీక్షణలో కొంతకాలం జరిగిపోతుంది.

చంకలో ఫైల్స్ పెట్టుకుని ఆఫీసులో అడుగుపెట్టిన కిరీటికి కొలిగ్స్ చమకులు వినిపించాయి.

"బుజ్జిబాబు నింపాదిగా వచ్చాడు పాపం!" ఎంతయినా అదృష్టవంతుడు కిరీటి ఆఫీసరుగారిముద్దు బిడ్డడు: ఏ కథలో కావ్యాలో అంకితమిస్తే పొంగిపోయి మనవాడు ఏంచేసినా ఊరుకుంటారాయన!"

ఫైల్స్ ముందేసుకు కూచున్న కిరీటి బుర్రపనిచేయడంలేదు.

ఇంతలో ఆఫీసరుగారు మిమ్మల్ని రమ్మంటున్నారు. అని పిలిచాడు ప్యూన్ అప్పారావువచ్చి.

ఏంజరుగుతుందో తనకు తెలా

**కీళ్ళనొప్పులకు ఇది బెస్టు**

న్యూక్లియర్ మాగ్నెటిక్ రెసోనాన్స్ (ఎన్.ఎం.ఆర్) అనే పద్ధతిద్వారా కీళ్ళనొప్పులను కనుగొని వాటిని తక్షణమే నయం చేసెయ్యొచ్చని బ్రిటిష్ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఇటువంటి నొప్పులు వచ్చినప్పుడు ఎక్స్‌రేతీసి వీటినిగురించి మందులు వాడి ఇంత తతంగముందన్నమాట. పోనీ ఇంత హడావిడీచేసినా ఫలితం వుంటుందా? ఏమో నమ్మకం లేదు. ఇప్పుడీ పద్ధతివలన కీళ్ళనొప్పులు వచ్చిన మొదటిదశలోనే అవి ఏరకానికి చెందినవో చాలా ఈజీగా కనుక్కోవడమే కాకుండా వాటికి చికిత్స చేయడం కూడా చాలా సులభమట.

## వ్యాధులపై వేటు
### తేనెటీగల కాటు

తేనెటీగలు కుడితే ఇంకేమన్నా వుందా? ఒళ్ళంతా దద్దుర్లెక్కి మండి పోదూ! అంటూ జనం భయపడి పోతూంటారు. కానీ- అభయం అక్కర్లేదు. తేనెటీగలు కుట్టడంవల్ల కొన్ని వ్యాధులు కూడా నయమయిపోతాయంటున్నారు చైనాకు చెందిన ఒక వైద్యుడు. తేనెటీగల కాటువలన కొన్ని ఎంజైములు వుత్పత్తయి రోగి నాడీమండలాన్నీ బాగుచేస్తాయనీ అందువలన కీళ్ళవాతంకూడా నయమౌతుందని ఆయనంటున్నారు. కడుపులో మంటలుకూడా ఈ కాటువలన తగ్గుతాయని ఆయన చెబుతున్నారు.

ను. అడుగులో అడుగు వేసుకుంటు ఆఫీసరు గదిలోకి వెళ్ళాడు.

సదరు ఆఫీసరు వారు అపర దూర్వాసుని అవతారం ఎత్తిన తరువాత, కొంతసేపు వాగ్యుద్ధం నడచిన తరువాత, మళ్ళీ ఎప్పుడూ ఇలాంటి వెధవ పని చెయ్యనని సంజాయిషీ పుచ్చుకున్న తరువాత బైటపడ్డాడు కిరీటి.

రచయితగారికి బాగా సన్మానం జరిగినట్టుంది- ఒకవేళ ఈయన నగారి కిళ్ళా ఖండాలను గురించి మాట్లాడేరేమో పెద్దగురూగారు- ఎంతయినా పెట్టిపుట్టాడు గురుడు.

కిసుక్కున నవ్వింది లేడీ టైపిస్టు వనజ.

ఒంటికి కారం రాసుకున్నట్టనిపించింది కిరీటికి.

మౌనముగా వచ్చి తన సీట్లో కూచున్నాడు.

చకచక ఆఫీసు వర్కు పూర్తి చెయ్యసాగేడు ఆరోజల్లా అన్యమనస్కంగానే గడిచింది.

సాయంత్రం ఐదు గంటలకు ఆఫీసునుండి బైటపడ్డాడు. ఎందుకో ఇంటికెళ్ళాలనిపించలేదు.

బీచ్ వైపుగా నడిచాడు.

ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటాల్ని ఆకాశంలో కిలకిలా రావాలు చేస్తూ ఎగిరే పక్షులిని చూస్తూ కూచున్నాడు.

చాలారోజులయి సృజన కనుపించలేదు.

'సృజన'- ఎంత మధుర స్పందన—

ఒక్కసారి ప్రశాంతి మదిలో మెదిలింది, ఏవగింపు, జుగుప్స,

తన ఆశయాలలో, అడుగుజాడల్లో తన జీవన సరళిలో పయనిస్తుందనుకున్న ప్రశాంతి తనని అశాంతి పాలు చేస్తుంది. ఆనాడు మామయ్య కన్నీళ్ళు చూడలేక ప్రశాంతి మెడలో మూడుముళ్ళు వేశాడు ఇప్పుడూ తనకి కన్నీళ్ళే మిగిలాయి.

శాంతియుత సహజీవనం కావాలి తనకు- కాని ఎడారిలా తయారయ్యింది తన బతుకు.

దూరముగా ఓ జంట కదిలి వస్తోంది ఇటు! చూడముచ్చటగా వుందా జంట.

అటువయిపే చూస్తున్నాడు కిరీటి.

ఆజంట చేరువౌతోంది ఒక్కసారి కిరీటి ఆశ్చర్య పోయాడు. ఎవరూ! సృజన- సందేహము లేదు- ఆమె సృజనే-

హలో కిరీటి- తనేవచ్చి పలకరించింది,

మునపటికంటే ఆనందముగా కనుపిస్తోంది సృజన. పక్కనేఉన్న పాతికేళ్ళ యువకుడ్ని చూశాడు తెల్లగా చిదిమితే పాలుకారేలావున్నాడా యువకుడు.

కాటుక తీర్చినట్టున్న నల్లని కళ్ళు, ఎర్రని పెదాలు, ఒత్తయిన ఉంగరాల జుత్తు- పైజామా లాల్చీలో వున్నాడు.

ఎవరూ? సృజన కళ్ళల్లోకి చూస్తూ ప్రశ్నించాడు.

మావారు-

ఐసీ- అతనిలో కరచాలనం చేశాడు.

ప్రఖ్యాత రచయిత కిరీటి- పరిచయం చేసిందామె.

అతను ప్రశంసా పూర్వకంగా చూశాడు కిరీటి వైపు.

**నెత్తురు కదపలను**
**కనిపెట్టేందుకు మందు**

గుండెపోటుకి అధిక రక్తప్రసారానికి కారణమైన నెత్తురు కుదపలను కనిపెట్టి వాటిని నయం చేసేందుకు పెన్సిల్వేనియా యూనివర్శిటీ లోని న్యూక్లియర్ మెడిసన్ ప్రొఫెసర్ అబ్బాస్ అలావీ ఫైబ్రిన్ యాంటీబాడీ ఇమేజింగ్ అనే రేడియో ధార్మికశక్తిగల ఔషధాన్ని కనిపెట్టారు. జెనెటిక్ ఇంజనీరింగ్ సూత్రంపై తయారైన ఈ మందును రక్తంలోకి ప్రవేశపెడితే- ఆ మందు నెత్తురు కుదపలదాకా పోయి అక్కడ కాంతి ప్రతిఫలిస్తుంది. గంటలోగా ప్రత్యేక కెమేరాతో ఫోటో తీయవచ్చుట.

"మీరు ఎప్పుడు శ్రీమతి అయ్యేరు?" నవ్వుతూ ప్రశ్నించాడు కిరీటి.

"నెలరోజులైంది- ఎవరికీ ఇన్విటేషన్స్ పంపించలేదు. చాలా సింపుల్‌గా జరిగిపోయింది మా మేరేజ్-"

"పోనీలెండి బహుమతుల బెడదతప్పింది!" నవ్వాడు కిరీటి.

"ఏం బహుమతిస్తారు?"

"రచనాశిల్పాన్ని!"

"ఇప్పుడయినా ఇవ్వొచ్చు"

అప్పటికప్పుడు కాగితంమీద ఏవో కవితావాక్యాలు రాసిచ్చాడు.

నవ్వుకుంది సృజన.

అది చదివి చెప్పింది సృజన భర్తతో.

అతనికళ్ళలలో మెరుపులు.

"ఇలా కూర్చోండి!" పక్కన చోటుచూపిస్తూ అన్నాడు కిరీటి

"మేం వెళ్ళాలి! ఇప్పట్లోనాకు మళ్ళీవిశాఖవచ్చే అవసరం కలగదు! నేను కలకత్తా వెళ్ళిపోతున్నాను!" అంది సృజనబిడ్డను తాకి విఫలీకృతమవుతున్న కెరటాల వంకచూస్తూ

ప్రశ్నార్థకంగాచూశాడుకిరీటి

"సారీ కిరీటి చెప్పటం మరిచాను! ఈయనప్రఖ్యాత బెంగాలీ రచయిత రమేష్ చంద్రముఖర్జీ! ఈయన అనువాదాలెన్నో సృజన పత్రికలో వచ్చాయి"

"ఐసీ ఏదో భావనా సరళిఅంతరంగంలో చోటు చేసుకుంది. కన్నులలో ఏదోకాంతి, అంతకు మించిన నైరాశ్యం ఏ జీవితం ఏ తీరంచేరుకుంటుందో!"

"మేంవెళ్తాం" అందిసృజన

వెనుదిరిగి వెళ్ళిపోతున్న ఆ జంటను చూస్తూ అనుకున్నాడు కిరీటి.

"సృజన అదృష్టవంతురాలు తన అభ్యుదయంలో తనఆశయాలలో తన జీవనసరళి పయనించే వ్యక్తినిఎన్నుకుంది ఏవ్యక్తికైనా మనసుకు తోడుగా మరో మనిషుంటేచాలు"

"ముఖర్జీనువ్వు అదృష్టవంతుడివి ఇంకెన్ని కళా ఖండాలు సృష్టింపబడతాయో నీ నుండి సృజన లాంటి తోడు ఎన్నిజన్మల పుణ్యఫలమో"

ఆ జంటకనుమరుగయ్యేవరకూ అలా చూస్తూ వుండిఇంటిముఖం పట్టాడు కిరీటి. ★